"జిందగీ ఏక్ సఫర్ హై సుహానా!..."

—ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

"జిందగీ ఏక్ సఫర్ హై సుహానా, యహాఁకల్ క్యాహో కిసనే జానా" అని హమ్ చేస్తూ డ్రైవ్ చేస్తున్నా అంబాసిడర్‌ను. రాత్రి 12 గంటలయింది. డ్రైవర్ వెనుక సీట్లో నిద్రపోతున్నాడు. చిన్న వాటంగా డ్రైవ్ చేసుకొచ్చాడు. కావాలంటే తను నిద్రపోతే నాకు నిద్ర వచ్చేవరకూ తను డ్రైవ్ చేయవచ్చునని, అతణ్ణి నిద్రపొమ్మన్నాను. నా పక్కన తబలిస్ట్ మధు సిగరెట్టు చివరి నిప్పు మహా పారి ఎర్రగా మండింది. వెనుక సీటులో కూర్చున్న వయొలినిస్టు ప్రభాకర్ రేపు తను వ్రాయబోయే "ట్రినిటీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్, లండన్" ఎగ్జామ్‌ను గురించి ఆలోచిస్తున్నాడు. ఉదయం 9 గంటలలోపు మద్రాసు చేరగలమా, లేమా అని వాడి బాధ. ఇంకా కోయంబత్తూరు రాలేదు. పొల్లాచి వదలి 15 మైళ్ళు వచ్చాము.

ఆ రోజు (5-11-71) రాత్రి పొల్లాచి 'బ్లూ డైమండ్ ఎసోసియేషన్' వాళ్ళ తరఫున మా కచేరి జరిగింది. ప్రక్కరోజు ఉదయం, హార్మోనిస్టు రాజాకు, వయొలినిస్టు ప్రభాకర్‌కూ మ్యూజిక్ ఎగ్జామినేషన్ వుంది. తబలిస్టు మధుకు ఉషశ్రీ వారి

మ్యూజిక్ రిహార్సల్స్ వుంది. అందుకని మిగతా ఏడుగురుమందిని ట్రైన్లో పంపి మేము నలుగురం డ్రైవరూ నా కారులో బయలుదేరాం.

"నువ్వు పాడిన పాటకు అర్థమేమిటి?" రాజా అడిగాడు.

"ఒక విధంగా ఉమర్ ఖయ్యాం తత్వమే ఇందులోనూ ఉంది" అన్నా.

"అంటే?" అన్నాడు రాజా.

చరణం పాడాను.

"మౌత్ ఆతీ హై ఆయేగీ ఏక్ దిన్
జాన్ జానీ హై జాయేగీ ఏక్ దిన్
ఐసీ బాతోంపె క్యా ఘబ్‌రానా
యహాఁ కల్ క్యాహో కిసనే జానా"

అంటే మృత్యువు ఏదో ఒకరోజు రాక తప్పదు. ప్రాణము పోకా తప్పదు – ఇది తెలిసి, అలాంటి మాటలకు భయపడ్డం ఎందుకు? రేపేం అవుతుందో మనకు తెలియదు. జీవితాన్ని ఒక విలాస యాత్రగా ట్రీట్ చెయ్ అని అర్థం' అని చెప్పాను.

"అంటే మన ప్రయాణం లాంటిదేనా" అన్నాడు మధు మరో సిగరెట్ వెలిగిస్తూ.. అందరూ నవ్వారు.

'శంకర్ – జైకిషన్ చేసిన ఈ పాటకూ జైకిషన్ హఠాన్మరణానికీ ఎంత కోయిన్సిడెన్స్!' అన్నాడు బరువుగా ప్రభాకర్. వాడు శంకర్ – జైకిషన్ ఫాన్.

వాతావరణం చాలచల్లగా వుంది. చెదురు మదురుగా చినుకులు పడుతున్నాయ్ – చల్లటిగాలి వస్తూంటే విండో గ్లాస్ మూసి వైపర్స్ ఆన్ చేశాను.

"జైకిషన్ ఇంత యర్లీ స్టేజిలో పోవడం ఎంతో

మా అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఫోను నెంబరు 73384-85

గ్రామ్స్ : ఆటో మొబైల్

భారత్ ఆటో ఎంటర్‌ప్రైజెస్

బందరు రోడ్, లబ్బీపేట

పోస్టు బాక్సు నెంబరు 398

విజయవాడ - 10



నమ్మకమైన రిపేర్లు ★ నాణ్యమైన సర్వీసింగు ★ జెన్యుయిన్ స్పేర్లు



ఫియట్ కార్లు, ఫార్గో ట్రక్కులు బస్సులు, వాన్లు, బస్సు బాడీలకు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు అనుమతి పొందిన సబ్ డీలర్లు.

నాకు సుబ్బరామన్ పోవడం గుర్తొస్తూంది అన్నాడు రాజా!

"మరపురాని బాధకన్నా మధురమేలేదు
గతముతలచి వగచేకన్నా సౌఖ్యమేలేదు
అందరాని పొందుకన్నా అందమేలేదు.
ఆనందమేలేదు

ఎంతబాగా చేశారో ఆపాట అయన అన్నాడు మధు సిగరెట్ దమ్ము గట్టిగా వదుల్తూ.

అదే తమిళంలో పాడాడు రాజా నాకవినిపించింది. సుబ్బరామన్ పాటలు ఏవిపాడుతున్నా శరీరం రోమాంచితమవుతుంది మరి కావేవు పాడదామని పిస్తుంది.

ఈలోపల కోయంబత్తూరు వచ్చాం. దాదాపు 2 గం॥ అయింది. ఊళ్ళో కారుపెడుతున్నంతసేపూ ఎవరూ మాట్లాడలేదు.

తరువాత ప్రభాకర్ అన్నాడు.

"సుబ్బరామన్ చనిపోయినప్పుడు ఆయన వయసు ముప్ఫైలోపేనటగా!"

'జిందగీ ఏక్ సఫర్ హై సుహానా, యహాఁకల్ క్యాహో కిస్‌నే జానా" నేను నవ్వుతూపాడాను.

"గొప్ప మ్యూజీషియన్లందరూ అంతేనోయ్ చాలా ఎర్లీగా వెళ్ళిపోయారు అన్నాడు రాజా.

'అయితే మనమూ అంతేనన్నమాట" కాలర్ పైకిలేపి మధు అన్నాడు అందరూ నవ్వారు.

'ఏడిసినట్టేఉంది మనం అంతగొప్ప మ్యూజీషియన్లు కావడానికి చాలారోజులు పడుతుంది అప్పటికి మనం ఎలాగూ ముసలివాళ్ళ మవుతాం కాబట్టి మనవి ఎర్లీ డెత్స్ కావు." అన్నాను నేను.

ప్రభాకర్ గుసిరాడు 'అసలే వర్షం, అందులో చాలు డ్రైవింగు, రేపొద్దున పరీక్షకెళ్ళగలమూ? లేదా? అని భయ్యంటే మీ ఎర్లీ డెత్స్ ఏవిట్రా మీ దుంపతెగ

"జిందగీ ఏక్ సఫర్ హైసుహానా

రేపు ఏమవుతుందో ఎవరికి తెలుసూ'

మధుసగం తెలుగూ సగం హిందీలోపాడాడు ప్రభాకర్ ని ఉడికిస్తూ

ఇలాగే సరదగా మాట్లాడుతూ 4 గం॥లకు సేలం చేరాం. ఒకానొక పెద్దమనిషి సలహా ప్రకారమూ అని దగ్గరిదారి వదిలి ధర్మపురిమీదుగా మళ్ళించాం కారును. అందువల్ల మా తడనంగా ఆయిన దూరం 60 మైళ్ళు.

సేలం దాటిన తరువాత 25మైళ్ళపతల ఇంజన్ హీట్ అవడానికని కారును ఆపాం. అదో చిన్న అడవి. అందరూ క్రిందకు దిగారు. డ్రైవర్ ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు.

ప్రభాకర్ వెలుపలికి రాగానే

"బాబూ! అసలే టైమ్ చాలదు. అందులో షార్ట్‌రూటువదలివచ్చాం. పరీక్షటైముకు అందుకో గలమంటావా?" అడిగాడు.

"జీవితమెంతో తీయనిది

అందుకనె అతి స్వల్పమది,"

మధు చిలిపిగా పాడాడు. డిక్కీలోడబ్బాలోని నీళ్ళను రేడియేటర్‌లో పోస్తూ.

'ఒరేయ్! అసలే భయపడి ఛస్తుంటే ఈ వేదాంతపు పాటలెమిట్రా' అర్ మోస్ట్ ఏడ్చాడు ప్రభాకర్.

"మన కారుకు ఆక్సిడెంట్ అయినా ఈడ్రైవర్ కుంభకర్ణుడు లేచేలాలేడు" అన్నాడు రాజాకారులో కూర్చొని డోర్ గట్టిగా వేస్తూ.

'ఒరేయ్ అప్రాచ్యపు గాడిదా! ఇలాంటి మాటలు మాట్లాడావంటే నేను దిగిపోతానంతే" అరిచాడు ప్రభాకర్.

నవ్వుతూ కారు స్టార్ట్ చేశాను.

6 గం॥లకు ధర్మపురి చేరాం. అంటే దాదాపు 100 మైళ్ళ ప్రయాణం చేశామన్నమాట.

డ్రైవర్‌తోసహా అందరం లేచి మొహాలు కడిగి టీ తాగాం. అక్కడినుంచి బయలు దేరేసరికి 6.30 అయింది.

డ్రైవర్ స్టీరింగ్ ముందు కూర్చున్నాడు. నేను వెనక్కెళ్ళాను. మధుజోకులు. ప్రభాకర్ చీదరింపులు మామూలుగానే జరుగుతున్నాయి. ఎవరు నిద్ర పోయినా డ్రైవరకు నిద్రవస్తుందేమోనని అందరు మాట్లాడుతున్నారు

నా కెప్పుడో మాగన్నుగా నిద్రపట్టింది కళ్ళు తెరిచే సరికి రాయవేలూరు గుండా వెళ్తున్నాం.

7.30 అయింది. కారు ఆపి కాఫీ తాగుదామని నేనూ, మధూ, అంటే ఇంకా 86 మైళ్ళు వెళ్ళాలి. ఆలస్యంచేస్తే టైముకి పరీక్ష కెళ్ళలేమని రాజా, ప్రభాకర్ గునిశారు. భాస్కర్‌ని త్వరగా డ్రైవ్ చెయ్యమని కళ్ళుమూసుకుని నిద్రకుపక్రమించా

ఇంకా స్పీడుగా వెళితే యాక్సిడెంట్ తప్పదని మధు అనడం. ప్రభాకర్ వాణ్ణి తిట్టడం వింటూండగానే నాకు నిద్రపట్టేసింది.

బహుశా పావుగంట అయ్యుంటోందేమో.

కీచుమని బ్రేకుల శబ్దం, పెద్ద కుదుపూ, మరో పెద్దశబ్దం, నేనెక్కడో లోయ లోపలికి దొర్లుతున్నట్లు నా మీద బరువుగా ఏవేవో దొర్లుతూనట్లు చుట్టూరా వలదలాడి జనం గగ్గోలు, పెట్రోలువాసన నా చేతిమీద ఏదో మొయ్యలేనంత బరువుగ కలా నిజమా

నేను కళ్ళు తెరిచి చూసేటప్పటికి కారుసీటు నా మీదుంది. అంటేకారు తల్లక్రిందు లయిందన్న మాట. కారులో ఎవ్వరూలేరు. ఎవరో మూలుగు తున్నట్లనిపించింది. చూస్తే ముందుసీటుకూ డాష్

ప్రఖ్యాత దర్శకుడు : ఆదుర్తి సుబ్బారావు

బోర్డుమీద పడి ఇరుక్కుపోయి మూలుగుతున్నాడు మధు వాడిని ఎవరో బయటకి లాగారు నేను మెల్లగా Front door window లోంచి బయటకి పాకా.

మిగతా వాళ్ళేమయ్యారో బయట ఎవరిని ఎలా చూడాల్సొస్తుందోనని ప్రాణాలు చిక్కబట్టుకొని చుట్టూ చూశాను రాజా, ప్రభాకర్, డ్రైవర నాకేమయిందో అని ఆత్రంగా చూస్తున్నారు. వాళ్ళ మొగాన కాళ్ళమీద చేతులమీద చిన్నచిన్న గాయలయాయ్ అంతే సగం ధైర్యం వచ్చింది.

మాకారు తల్లక్రిందులుగా రోడ్డుకు ఎడంవైపు పాతికడుగుల లోతున పడివుంది. రోడ్ మీద ఎడంవైపున ఉన్న టెలిగ్రాఫ్ స్తంభం సగానికి ఒంగిపోయి, తీగలు తెగిపోయాయ్ రోడ్ మీద కారు చుట్టూ 50 60 మంది జనంవున్నారు

ఎవ్వరో మధుని రోడ్ మిదకు మోసుకెళుతున్నారు కాసేపు నాకేమి తోచలేదు. నా కేమైనా దెబ్బలు తగిలాయేమోనని చూసుకోకుండా రోడ్ మిదకు పరుగెత్తాను

మధు ఎవరి ఒడిలోనో పడుకున్నాడు. గాభరాగా మధుని తట్టి పిలిచాను కదలలేదు. రాజా "మధూ! మధూ! అని తట్టిపిలిచాడు.

మధు మెల్లగా కళ్ళుతెరిచాడు. మాకు కొస్త ధైర్యమొచ్చింది మంచినీళ్ళు కావాలన్నట్టు సంజ్ఞ చేశా.

జనంలోంచి ఎవరో నిముషంలో సోడా తెచ్చారు మెల్లగా తాగి లేచికూచున్నాడు. ఎడంవైపు నడుము పైన నెప్పిగావున్నట్టు చూపించాడు. ఆపైనంతా విపరీతంగా వాచిపోయింది. పక్కటెముకలు ఏవైనా విరిగాయేమోనని అనిపించింది నాకు. ఏది ఏమైనా అందరూ ప్రాణాలతో బయటపడ్డాం.

అందరం కారు దగ్గరికెళ్ళాం తల్లక్రిందులుగా ఉన్నకారును అందరూకలిసి మామూలుగా ఉండేటట్లు తోశారు కారు చెప్పలేనంతగా దెబ్బతింది. ముందు విండ్ షీల్డు ఒక్కముక్క మిగలలేదు రేడియేటరూ కాంప్రెస్సరూ ముక్కముక్కలయ్యాయ్. కారుటాపు దాదాపు సీటులెవల్ కు అణిగిపోయింది. నాలుగుడోర్లు నలిగిపోయాయి డిక్కీలో ఇన్స్ట్రుమెంట్స్ మాత్రం చెక్కుచెదరలేదు.

ఇంతలో రాజా మధుని భుజం ద చెయ్యేశాడు చెప్పలేనంత బాధవేసింది. అంతవరకూ చూసుకోనేలేదు ఎడమభుజం విపరీతంగా వాచింది.

అక్కడున్న జనమంతా మమ్మల్ని దేవతా పురుషులను చూసినట్టు చూస్తున్నారు. ఇంతలోతున కారుపడిపోయింది! చెప్పలేనంతగా! దెబ్బతినింది. వీళ్ళెవరూ పెద్దదెబ్బలు తగలకుండా ఎలా బయటపడారా అని ఆశ్చర్యపడి పోతున్నారు. ఎవరో గుర్తుపట్టారు. ఇంతలో. 'ఇపర్ దాః పిణని పాడిగర్ బాలసుబ్రమణియండా!' అని ఇహ సినిమా వాళ్ళంటే వాళ్ళ రియాక్షన్ చెప్పాలా!

ఇదంతా డ్రైవర్ పొరపాటువల్ల జరిగిందని వాడిని ధడామడా తిట్టడం ప్రారంభించాను.

ఇంతలో జనంలోంచి ఎవరో అడ్డుపడి నాకు అసలు విషయం వివరించారు.

మా యాక్సిడెంట్ జరిగింది వేలూరు సిటీ లిమిట్స్ లోనే కాబట్టి డ్రయివర్ స్లోగానే వస్తున్నాడు (అప్పుడు నేను నిద్రపోతున్నాను.) ఇంతలో సడన్ గా రోడ్ కు కుడివైపునుంచి ఒక కుర్రాడు కారు వైపుకు పరుగెత్తుకొచ్చాడు డ్రైవర్ సడెన్ గా బ్రేకువేశాడు. అప్పటికే కుర్రాడు కారుముందుకు వచ్చాడు. వెంటనే డ్రైవర్ కారును ఫుల్ గా ఎడంవైపుకు కట్ చేశాడు ఎడమవైపు రోడ్ లేదు. పెద్ద గొయ్యివుంది. రోడ్ బార్డర్ లో ఉన్న టెలిగ్రాఫ్ స్తంభాన్ని గుద్ది కారు గొయ్యిలోకి మూడు పల్టీలు కొట్టి తలకిందులుగా నిలిచింది. కుర్రాడు దెబ్బలు తగలకుండా తప్పించుకున్నాడు

కారుకు అంత దెబ్బతగిలినా, మాలో ఎవ్వరికీ దెబ్బలు అంతగా తగలక పోవడం అదృష్టంగాక మరేమిటనుకోవాలి. అదీ సిటీ లిమిట్స్ లో జరగడం వల్ల ఏ సహాయం కావాలన్నా సులభంగా దొరికింది అయినా ఖైమ్ ఉంటే అలాగే ఉంటుంది. మామూలు రూటువదలి ఈ రూటులో వచ్చి ఇక్కడ ఆక్సిడెంటు జరగాలని ఉందేమో!

ఏది ఏమైనా రాజాకూ, ప్రభాకర్ కూ పరీక్షతప్పిపోయింది. కాని ఈ పరీక్షలో మాత్రం నెగ్గారు.

అక్కడ బాగా తెలిసిన స్నేహితులున్నందువల్లా, చూసిన జనం మా తప్పేమిలేదని చెప్పడంవల్లా, పోలీస్ ఫార్మాలిటీస్ త్వరగా ముగించుకుని, ఆంబరిగా మా గాయాలకు ట్రీట్ చేయించుకుని, స్నేహితుని కార్లో 3 గంటలకు మద్రాసు బయలుదేరాం. అప్పటికే తమిళపత్రిక మాలైమురసు లో నా ఫోటో దెబ్బతిన్న మా కారుఫొటోలతో సహా వేశారు.

'ఆహా పత్రికావిలేఖరులు సర్వాంతర్యాములు గదా!" అనుకున్నాము.

కారులో మధు "జిందగీ ఏక సఫర్ హైసుహానా" అని అందుకున్నాడు. ప్రభాకర్ వెర్రికోపంతో 'వెధవా ఇంకా వెధవకూతలు కుయ్యకు" అరిచాడు. మధు నవ్వాడు. పాపం పక్కటెముకలు నెప్పిచేశాయేమో! వెంటనే నోరుమూశాడు.

అంతవఱకూ త్వరగా వెళ్ళాలనుకుంటున్న రాజా, ప్రభాకర్ లు "కాస్త నిమ్మళంగా వెళ్ళుబాబూ!" అని డ్రైవర్ తో అనడంచూచి నాకు నవ్వొచ్చింది. ఇది నా జీవితంలో ఒకమరుపురాని ఎక్స్పీరియన్స్.

★

మా ఖాతాదారులకు, అభిమానులకు మా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు !

శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మ వైద్యశాలా సంఘము

(స్థాపితం : 1915) హెడ్డాఫీసు : బందరు రోడ్డు - విజయవాడ-2 ఫోన్ నెం. 76310

బ్రాంచీలు : | ఏజన్సీలు.

సామారంగము చౌకు, సత్యనారాయణపురం | గుంటూరు, గుడివాడ, బందరు, ఏలూరు, నందిగామ.

ఏ వ్యక్తికీ ఎటువంటి స్వలాభం లేకుండా, ఆయుర్వేద శాస్త్ర ప్రకారము నిపుణులయిన వైద్యులచే మందులు తయారు చేయబడు ధర్మ సంస్థ. మందుల అమ్మకం వలన వచ్చు లాభముతో రోజు 1 కి 1200 మంది రోగులకు ఉచితముగా వైద్య సహాయము చేయు నాలుగు ధర్మ వైద్యశాలలు ఈ సంస్థచేత నడుపబడుచున్నవి

ప్రజలందరూ ప్రోత్సహింపదగిన సంస్థ

వెంపటి శ్రీనివాసమూర్తి బి. ఏ., బి. ఎల్., గౌరవ కార్యదర్శి.

Source: Press Academy Website, Pragati Vara Patrika 1972

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan